05ATP27_05ATP27.qxd 24-06-2023 PM 11:19 Page 1



# జగన్ చేసిన పాపాలే రాష్ట్రానికి శాపాలు

## - చంద్రబాబే ఈ రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ - మాజీ మంత్రి పల్లె

కొత్తచెరువు, జూన్ 24, ప్రభాతవార్త


బహిరంగ సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

జగన్ చేసిన పాపాలే రాష్ట్రానికి శాపాలుగా మారాయని, ఎక్కడా చూసినా, ఏ రంగంలోని వారైనా పెరుగుతున్న ధరలు, క్షీణిస్తున్న జీవన ప్రమాణాలతో ఇబ్బందుల పాలౌతున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రమైన కొత్తచెరువుకు చేరుకున్న జోన్-5 భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రలో పల్లె మాట్లాడుతూ, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన మహానాడులో తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ప్రవేశ పెట్టిన మినీ మ్యానిఫెస్టోతో జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. స్వర్గీయ ఎన్.టి.రామారావు స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లను కల్పించగా, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఈ ప్రభుత్వంలో నిత్యవసర సరుకులు అమాంతం పెరిగి ఇసుక, మద్యం, పెట్రోల్, డీజిల్, విద్యుత్ చార్జీలు ఎడా పెడా వాయిస్తూ ప్రజలను నిలువుదోపిడి చేస్తున్నారన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నియోజకవర్గంలో ఇసుక దందా, భూ అక్రమాలు, కబ్జాలతో కోట్లకు పడగలెత్తుతున్నాడని మండలాల వారిగా అక్రమార్జనను వివరించారు. 193 చెరువులకు నీళ్ళు ఇస్తామని ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్నాడే కానీ, ఎక్కడా అమలు చేసిన పాపాన పోలేదన్నారు. వైసిపి ప్రభుత్వంలో అక్రమాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని, మానబంగాలు, చిన్నపిల్లలపై అత్యాచారాలు పెట్రేగిపోతున్నాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలకుగాను 10 సీట్లు తన సామాజిక వర్గానికే ఇచ్చుకొని సామాజికన్యాయం అంటున్నాడని, ఆ సామాజిక న్యాయం ఎక్కడుందో తెలపాలన్నారు. అదే తెలుగుదేశం ప్రభుత్వంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ ఇలా అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఏ మూల ఎవరికి ఏ కష్టం వచ్చినా ఈ పల్లె రఘునాథ్ రెడ్డి అంబులెన్స్ కన్నా ముందుగా వెళ్ళి వారి కుటుంబాన్ని ఆదుకుంటాడన్నారు. జగన్మోహన్ రెడ్డి తన కుటుంబంలోని వ్యక్తులకే భద్రలేకుండా చేశాడని, తన చిన్నాన్నే స్వయంగా హత్య గావింపబడితే విచారణకు సహకరించని ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రకు ఎక్కాడన్నారు. కనీసం తన తల్లి, చెల్లికి కూడా రక్షణ కల్పించలేని స్థితిలో ఉన్న జగన్ రాష్ట్రానికి ఏమి మేలు చేయగలుగుతాడని ప్రశ్నించారు. పుట్టపర్తిలో మీ పల్లె రఘునాథ్ రెడ్డి కోసం మీరు నిలబడాలని, మీ కోసం ఈ పల్లె రఘునాథ్ రెడ్డి నిలబడతాడన్నారు. తన చివరి రక్తపు బొట్టు వరకు తెలుగుదేశం పార్టీలోనే ఉంటానని, పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల కోసమే తన జీవితం అంకితం చేశానన్నారు. అనంతరం చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6 భవిష్యత్తు గ్యారెంటీ పథకాల గురించి గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికీ చేరేలా తెదేపా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కష్టపడ్డవారికి పట్టం కడతానని, పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వారిని ప్రక్కన పెడతామన్నారు. ఈ బస్సు యాత్రను ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# నేరచరితులపై ప్రత్యేక దృష్టి సారించండి

## - ఎన్‌డిపిఎస్‌లో దర్యాప్తు వేగం పెంచండి -అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి

పుట్టపర్తి,జూన్ 24, ప్రభాతవార్త


జిల్లా ఎస్‌పితో చర్చిస్తున్న డిఐజి అమ్మిరెడ్డి

నేర చరిత్ర కలిగిన వారిపై ప్రత్యేక దృష్టి సారించాని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా డిఎస్‌పిలు, సర్కిల్ అధికారులతో నేలవారినేర సమీక్ష సమావేశంను ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డితో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరచరిత్ర కలిగిన వారి నడవడికలపై ఎప్పటికప్పుడు పోలీసులు దృష్టి పెట్టాలన్నారు. అవసరమైన వారిని ప్రతి రోజూ స్టేషన్‌కు హాజరు కావాల్సిందిగా ఆదేశాలు జారీ చేయాలన్నారు. వారి ప్రవర్తనలో మార్పులు రాకుండా అసాంఘికంగా వ్యవహారాలకు పాల్పడితే పిడియాక్ట్ నమోదుకు నివేదికలు అందించాలన్నారు. ఎన్‌డిపిఎస్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రాథమిక స్థాయిలో నిఘా పెంచి కేసుల దర్యాప్తులో వేగం పెంచాలన్నారు. జిల్లాలోని రహదారులపై బ్లాక్ స్పాట్‌లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫోక్సో కేసులలో శాస్త్రియ, సాంకేతిక ఆధారాలపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులు కేసుల నుండి తప్పించుకోవడానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌పి ఎస్.వి. మాధవరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో శాంతి భద్రతలపై పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. నేరాలలో రికవరీల గురించి సర్కిల్ వారిగా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి సిడి ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. బక్రీదు పండుగ నేపథ్యంలో జిల్లా పరిధిలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా పీస్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు, సెబ్ ఇఎస్ రవికుమార్, సిఐలు పాల్గొన్నారు.

# నూతన రైలు మార్గం డబ్లింగ్ పనులకు సహకరించండి...

## - ప్రభుత్వ నిభంధనల మేరకు నష్ట పరిహారం అందిస్తాము... - ఆర్‌డిఓ రవీంద్ర

గుంతకల్లు, జూన్ 24 ప్రభాతవార్త


కసాపురం రైతులతో సమీక్షిస్తున్న ఆర్‌డిఓ రవీంద్ర, హాజరైన రెవెన్యూ అధికారుల బృందం.

గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామ సరిహద్దులలో గల గుంతకల్లు – గుంటూరు రైలు మార్గం డబ్లింగ్ పనులకు రైతులు సహకరించాలని, ప్రభుత్వ నిభందనల మేరకు ఆయా వ్యవసాయ భూములకు సంబందించి నష్టపరిహారం అందిస్తామని ఆర్‌డిఓ రవీంద్ర హామీ ఇచ్చారు. శనివారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో ఆయన ఆయా ప్రాంతంకు చెందిన వ్యవసాయ భూముల రైతులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీకుల సౌకర్యార్థం మెరుగైన సేవలుగా రైల్వే అభివృద్ధి పనులలో భాగంగా గుంతకల్లు - గుంటూరు వెళ్లు రైలు మార్గం డబ్లింగ్ పనులకు రైల్వేశాఖ అధికారులు శ్రీకారం చుట్టారన్నారు. సదరు పనులకు సంబందించి భూసేకరణలో భాగంగా ఆయా రైతులు సహకరించాలన్నారు. ఆయా రైతులకు న్యాయసమ్మతంగా ప్రభుత్వ నిభంధనల మేరకు ఆయా భూముల విలువల నష్టపరిహారం చెల్లింపుల హామీ ఇచ్చారు. దీంతో ఆయా రైతులు అంగీకారం తెలుపుతూ సమ్మతిపత్రాలపై సంతకాల సేకరణ గావించారు. ఈ విషయంపై వీలైనంత త్వరలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయంకు నివేదికలను అందించి ఆయా రైతుల ఖాతాలలో నష్టపరిహారం సొమ్మును జమ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.రాము, సర్వేయర్ మారెప్ప, విఆర్‌ఓ పవన్ పాల్గొన్నారు.

# నింబగల్లులో ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

## -రూ.9వేలు నగదు స్వాధీనం

ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో శనివారం సాయంత్రం పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురు జూదరులను అరెస్టు చేసి వారివద్ద నుండి 9వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేసినట్లు సమాచారం.

# అప్పుల బాధ తాళలేక యువ రైతు ఆత్మహత్య

## -పెన్నహోబిళం బగిరిగుండ్ల ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకున్న రైతు -వ్యవసాయం కోసం చేసిన అప్పులు రూ.8 లక్షల వరకు పేరుకుపోయిన ఫలితం

ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త


ఉరి వేసుకొని మృతి చెందిన యువ రైతు బాణాల చంద్రశేఖర్.ఇన్‌సెట్‌లో బాణాల చంద్రశేఖర్ (ఫైల్‌ఫోటో)

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామానికి చెందిన బాణాల చంద్రశేఖర్ (38) అనే యువరైతు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మండల పరిధిలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలోని బగిరిగుండ్ల ప్రాంతంలో చెట్టుకు చీరతో ఉరి వేసుకొని మృతి చెందగా సాయంత్రం గుర్తించారు. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే... చంద్రశేఖర్‌కు మరో ఇద్దరు సోదరులు ఉండగా అందరికీ కలిపి గ్రామంలో 4 ఎకరాల భూమి ఉందని అందులో వేరుశెనగతోపాటు టమోటా, మిరప, వరి పంటలను సాగు చేసి జీవనం సాగిస్తున్నాడని సమాచారం. అయితే ప్రకృతి వైపరిత్యాలు, చీడపీడల కారణంగా పంటలు సరిగ్గా పండకపోవడంతో వ్యవసాయం కోసం చేసిన అప్పులు 8 లక్షల రూపాయల వరకు పేరుకుపోయినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే అప్పులు ఎలా తీర్చాలని నిత్యం మదనపడుతూ కుటుంబాన్ని పోషించుకోవడానికి పెన్నహోబిళంలో దేవస్థానంవద్ద చిల్లర కొట్టు పెట్టుకొని జీవిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే జీవితం మీద విరక్తి చెంది శనివారం మధ్యాన్నం చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందినట్లు సమాచారం. మృతునికి భార్య మల్లేశ్వరి, ఇద్దరు కుమార్తెలు జాహ్నవి, యశ్విని, కుమారుడు తనుష్ ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# భూమి విషయంలో ఓ దంపతులపై దాడి

## - తనయుడిని మరో ప్రాంతంకు పరుగులు పెట్టించిన వైనం - పోలీసులకు విన్నవిస్తే ఉచిత సలహాలుగా ఆసుపత్రికి వెళ్లు అంటున్న వైనం


ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న వైటి చెరువు గ్రామ వాస్తవ్యులు వై.రామపుల్లయ్య,నాగమణి దంపతులు

గుంతకల్లు, జూన్ 24 ప్రభాతవార్త

గుంతకల్లు మండలపరిధిలోని వైటి చెరువు గ్రామానికి చెందిన వై.రామపుల్లయ్య, నాగమణి, దంపతులతో పాటు తనయుడు పురుషోత్తంలపై శనివారం మధ్యాహ్నాం అదే గ్రామానికి చెందిన బెస్త శ్రీనివాసులు, బెస్త నారాయణస్వామిలతో పాటు మరో 7మంది దాడికి పాల్పడి గాయపర్చిన సంఘటన చోటుచేసుకుంది. సదరు సంఘటనకు సంబందించి దాడిలో గాయపడిన దంపతులు గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ వారు తెలిపిన వివరాల మేరకు... తమకు 5ఎకరాలుగా రెండు ప్రాంతాలులో వేర్వేరుగా 10ఎకరాలు వ్యవసాయ భూమి ఉందన్నారు. అందులో భాగంగా ఓ 5 ఎకరాలు భూమి చుట్టు పరిసరాలలో గ్రామానికి చెందిన బెస్త శ్రీనివాసులు, బెస్త నారాయణస్వామిలకు చెందిన భూములు ఉన్నాయన్నారు. వారి భూములకు తమ భూమి అడ్డంగా ఉందన్న నెపంతో భూమిని విక్రయించాలని డిమాండ్ చేస్తూ గతం నుండి తమపై పెత్తనం చెలాయిసూ్త బెదిరింపు చర్యలకు కూడా పాల్పడ్డారన్నారు. సదరు విషయంలో నాడు పంచాయితీలు పెట్టించారని, తాము మాత్రం సదరు భూమిని విక్రయించడం సాధ్యపడదని చెప్పామనా న్నరు. దీంతో తాము పొలంలో పనులను నిర్వహిస్తుండగా వారితో పాటు బెస్త శివ, (శ్రీనివాసులు తనయుడు) బెస్త రవి, బెస్త బండెప్పలతో పాటు మరో నలుగురు వ్యక్తులుగా తమ అనుయాయులతో మూకుమ్మడిగా దాడికి ఉపక్రమించారన్నారు. వారి దాడిలో భాగంగా తమ పట్ల అమానుష తీరులో దాడికి ఉపక్రమించడం, తమ తనయుడి పట్ల విచక్షణారహితంగా దాడి చేస్తూ చంపేస్తామంటూ మరో దాదాపు 12మంది వెంబడిసూ్త పరుగులు పెట్టించడంతో కర్నూలు జిల్లా జొన్నగిరి గ్రామంకు చేరుకుని పోలీసులను ఆశ్రయించడం జరిగిందన్నారు. సదరు దాడి ఘటనలో తాము గాయపడి స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో అధికారులను ఆశ్రయించగా ఎస్సై తమ పట్ల విస్మయం తీరులో తమ గోడును పట్టించుకోకుండా నిర్లాక్షిణ్యంగా వ్యవహరిస్తూ గాయపడితే ఆసుపత్రికి వెళ్లి వైద్యసేవలను పొందాలని ఉచిత సలహాలు ఇవ్వడం జరిగిందని వాపోయారు. తమకు రక్షణ కరువుగా పోలీసులు వింతపోకడల తీరులో ఉచిత సలహాలు ఇవ్వడం పట్ల తమకు ప్రాణరక్షణ కల్పి ంచాలని జిల్లా పోలీస్ అధికారులను వేడుకుంటున్నామని ఆవేదనగా వెల్లడించారు.

# బదలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం


సన్మాన కార్యక్రమ దృశ్యం

మడకశిర జూన్ 24 ప్రభాతవార్త;

మండల పరిధిలోని బుళ్లసముద్రం పాఠశాల సముదాయము పరిధిలో శనివారం బుళ్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కె.విశ్వనాథ్ అధ్యక్షతన బదలీలలో వేరే మండలలాలకు వెళ్లిన 10 మంది ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినీలకు ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా మడకశిర ఎంఈఓలు భాస్కర్ నరసింహామూర్తిలు పాల్గొన్నారు. బదలీ అయిన ప్రధానోపాధ్యాయుడు సబ్బారావు, సరస్వతమ్మ, లీలావతి, ఉగ్రనరసింహులు, భానుచంద్ర, శ్రీనాథ్, ప్రేమలత, వసంతలక్ష్మీ, అంజనప్ప, హరినాథ్‌రెడ్డి లను ఎంఈఓలు భాస్కర్ నరసింహామూర్తిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామరెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జైపాల్, స్కూల్ పిసి చైర్మన్ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# పట్టణంలో మజీద్ సమీపంలో జింక మృతి

## - జింక మృతిపై స్థానిక ప్రజలు పలు అనుమానాలు - అధికారుల ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది సహకారంతో దహన సంస్కారాలు


మృతి చెందిన జింక

గోరంట్ల,జూన్ 24,ప్రభాతవార్త:

పట్టణ నడిబొడ్డున మజీద్ ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున జింక అనుమానాస్పదంగా మృతి చెందిన సవఘటన చోటు చేసుకుంది. స్థానిక ప్రజల అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం స్థానిక పశువైద్యశాలలో పంచనామ తర్వత అటవీ శాఖ ఆధ్వర్యంలో ఖననం కాల్చి వేశారు. ఈ సంఘటనకు సంబంధించి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దారి తప్పి జింక గ్రామంలోని పరుగులు తీసుకుంటూ వచ్చిన సందర్భంలో కుక్కల దాడిలో మృతి చెంది ఉంటుందని కొందరు,కొందరు వ్యక్తులు జింకలను వేటాడి వాటి మాంసాన్ని అమ్ముకుంటూన్నారని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై బీట్ ఆఫీసర్ గిరీష్ మాట్లాడుతూ పట్టణ సమీపంలో ఉన్న రావి కుంటలో నీళ్ల తాగుటకు తరచుగా వస్తూ ఉంటాయని,అసమయంలో దానానా క్కులు చూసి తరుమూ కుంటూ పట్టణంలోకి వచ్చి ఉండవచ్చనని కుక్కుల దాడిలో జింక చనిపోయి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా పట్టణం నడిబొడ్డున వన్యప్రాణి అయిన జింక మృతి చెందడంపై పలు అనుమానాలకు దారితీసింది. ఈ విషమంపై సంబంధిత అధికారులు ప్రజల అనుమానాన్ని నివృత్తి చేయవలసిన అవసరం ఎంతైన ఉందనీ స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. పంచనామ తదనాంతరం జింక మృత దేహాన్ని పంచాయతీ అధికారుల అదేశాల మేరకు పంచాయతీ సిబ్బంది ట్రాక్టరులో తీసుకుని వేల్లి మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న కట్ల మాషన్ వద్ద ఫారెస్ట్ ఆఫీసర్ గిరీష్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది దహన సంస్కారాలు చేశారు.


జింకను దహన సంస్కారం చేస్తున్న దృశ్యం

# ఎస్ఐ ఇషాక్‌భాషను సన్మానించిన బిజెపి నాయకులు


ఎస్ఐను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

మడకశిర జూన్ 24 ప్రభాతవార్త;

పట్టణంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఇషాక్‌భాషను బిజెపి నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ మరియు రాష్ట్ర మార్కెట్ యార్డు ఆర్‌బికె సెంటర్స్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఇషాక్‌భాషను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చూడాలని ఎస్ఐకి వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కెవిఆర్.గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ, విరుపాక్షి నారాయణ. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో కంప చెట్ల తొలగింపు

మడకశిర జూన్ 24 ప్రభాతవార్త;


పాఠశాల ఆవరణంలో కంపచెట్లను తొలగిస్తున్న జేసిబి

మండల పరిధిలోని కల్లుమర్రి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప చెట్లు ఎక్కువగా పెరిగి విషపురుగులు సంచరిస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని ఆగ్రామ సర్పంచ్ గంగమ్మ నాగరాజు వెంటనే పాఠశాలలోని కంపచెట్లను జేసిబితో తొలగించి కూలీలతో పాఠశాల ఆవరణంను శుభ్రం చేయించారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణారెడ్డి, పిఈటి ప్రకాష్, కదిరి నరసింహామూర్తిలు ఇతని వెంట ఉన్నారు.

# ఈనెల 30న నిరసనలకు పిలుపునిచ్చిన వామపక్షాలు


వామపక్ష పార్టీ శ్రేణుల సమీక్ష సమావేశం దృశ్యం.

గుంతకల్లు, జూన్ 24 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న విద్యుత్ చార్జీల భారం చర్యలను వ్యతిరేకిస్తూ ఈనెల 30వ తేదీన పట్టణంలోని విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలకు వామపక్షాలైన సిపిఎం, సిపిఐ పార్టీల శ్రేణులు సంయుక్తంగా పిలుపునిచ్చారు. శనివారం స్థానిక హంపిరెడ్డి భవన్‌లో సిపిఎం పార్టీ నాయకుడు సాకే నాగరాజు అధ్యక్షతన వామపక్షపార్టీల శ్రేణులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి గోపి తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ఇష్టారాజ్యంగా పాలన సాగిస్తూ విధ్యుత్ చార్జీల భారం మోపుతున్న తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికే రూ.4,500 కోట్లు భారం మోపిందని, రాబోవు రోజుల్లో మరింతగా రూ.12వేల కోట్లు సర్‌చార్జీల పేరుతో భారం మోపేందుకు సిద్ధంగా ఉందన్న సమాచారం ఉందన్నారు. గతంలో పరిశ్రమలకు, సంపన్నుల పట్ల మాత్రమే అధికంగా భారం మోపేవారని, ప్రస్తుతం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై భారం వేయాలన్న తలంపుగా నిర్ణయాలు తీసుకునేందుకు ముఖ్యమంత్రి జగన్ సిద్ధపడుతున్న తీరు హేయంగా ఉందన్నారు. ప్రభుత్వ పాలకులు ఎన్నికల ముందు చెప్పింది ఒకటి ప్రస్తుతం కోట్లాది రూపాయిలు అధికంగా భారం వేసేందుకు చర్యలు తీసుకుంటున్న తీరు భాధాకరమన్నారు. ఏదిఏమైనా ప్రజలకు భారంగా తలపెట్టిన విద్యుత్ చార్జీల మోతల పట్ల తమ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రజలకు అండగా తాము నిరసన కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం

## - మండల సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి(సమర)


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గోరంట్ల,జూన్ 24,ప్రభాతవార్త:

మండల పరిధిలోని గౌనివారిపల్లి, మలసముద్రం, కొండాపురం, కమ్మవారిపల్లి పంచాయతీ సచివాలయ పరిశిలో వాలంటీర్లు,గృహసారథులు సచివాలయ కన్వీనర్లకు గోరంట్ల మండలం జె.సి.ఎస్(సచివాలయ)కన్వీనర్ కసిరెడ్డి నరసింహారెడ్డి,ఎం.ఎల్.ఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ ంగా తీసుకున్న జగనన్న సురక్ష కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు ప్రభావతి ఆది,అనిత వెంకటరమణ,మనీ శివశంకర్‌రెడ్డి,ఎంపీటీసీలు బాబు రెడ్డి,సచివాలయ కన్వీనర్లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేకతను సొమ్ముచేసుకుందాం

**- సమిష్టి కృషితో విజయం సాధిద్దాం - పరిటాల శ్రీరామ్**


మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్


పార్టీలో చేరిన వారితో పరిటాల శ్రీరామ్

**ధర్మవరం టౌన్; జూన్ 24 ప్రభాత వార్త :** అవకాశం వస్తే వైసిపిని తొక్కి పారేయాలన్న కసి ప్రజల్లో ఉందని దాన్ని టిడిపి వైపు తిప్పుకుని ఓటు రూపంలో రాబట్టుకుందామని పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణపండపంలో జరిగిన కార్యక్రమంలో పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోరాటంలో భాగస్వాములు అయ్యేందుకు పార్టీలో చేరినవారికి ఆయన స్వాగతం పలికారు. ధర్మవరంలో సాగుతున్న రాక్షస పాలనను అంతమొందించేందుకు పార్టీ కార్యకర్తలతో పాటు అన్నివర్గాల ప్రజల సమిష్టికృషి అవసరం అన్నారు. టిడిపిలో చేరేందుకు ప్రజల్లో ఉత్సాహం ఉన్నప్పటికీ దుష్టపాలనలో సాహసించలేకపోతున్నట్లు తెలిపారు. భయాన్నివీడి పోరాటంచేసినప్పుడే పరిటాలరవీంద్ర ఆత్మకుశాంతి కలిగించినట్లు అవుతుందని ఆయన సూచించారు. ధర్మవరంలో ప్రజావ్యతిరేక పాలకులను సాగనంపేందుకు టిడిపి తనను ఇక్కడకు పంపిందని తెలిపారు. తనకు ప్రజల సహకారం అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు. ధర్మవరంలో మార్పు తేవాలని, అందుకు పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయనని ఆయన బరోసా ఇచ్చారు. పార్టీ కార్యదర్శి గోనుగుంట్ల విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇటీవల విడుదలైన భవిష్యత్తుకు గ్యారంటీ మ్యానిఫెస్టోను విస్తృతంగా ప్రజలకు వివరించాలని సూచించారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు తగిన గౌరవం ఉంటుందని, ఎన్నికల సమయంలో తారతమ్యాలు లేకుండా పనిచేయాలని ఆయన సూచించారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, ప్రతిరోజూ ఓటర్ల జాబితాలో తమ ఓట్లను సరిచూసుకోవాలని ఆయనకోరారు. కార్యక్రమంలో చిగిచెర్లఓబిరెడ్డి, బీబీ,రమేష్‌బాబు, సాహేబీ, వేణుగోపాల్‌రెడ్డి, ముత్యాలప్ప, బోయరవిచంద్ర తదితరులు మాట్లాడారు. కండువాలు వేసుకుంటే సరిపోదని కష్టపడి పనిచేయాలని సూచించారు. ధర్మవరంలో రాక్షసునికీ పరిటాల శ్రీరామ్‌కు యుద్ధం జరగబోతోందని, అందరూ భాగస్వాములై విజయదుందుభి మోగించాలని కోరారు. అంతకుముందు టిడిపినుండి వైసిపిలోకివెళ్ళిన నాగేషు, చంద్రమోహన్ బాబు, శ్రీనివాసులు,దుర్గేష్‌లతో పాటు మరో నలుగురు పార్టీలో చేరారు. పార్టీ కండువాలతో పరిటాల శ్రీరామ్ వారిని పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ యువనాయకుడు పరిటాలశ్రీరామ్ నాయకత్వంలో పనిచేసేందుకు ఇష్టపడి పార్టీలో చేరినట్లు తెలిపారు. పరిటాల శ్రీరామ్ ధర్మవరం వస్తే ఫ్యాక్షన్ వస్తుందని వచ్చిన అపోహలు నిరాధారమన్నారు. పరిపక్వత చెందిన శ్రీరామ్ ధర్మవరంకు అవసరమన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 26న జరిగే బస్సు యాత్రను విజయవంతం చేద్దాం


మాట్లాడుతున్న బిసి సెల్ జిల్లా అధ్యక్షులు రంగయ్య

**రామగిరి, జూన్ 24 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో జరుగుతున్న బస్సు యాత్రను విజయవంతం చేద్దామని బిసిసెల్ జిల్లా అధ్యక్షులు రంగయ్య పిలుపునిచ్చారు. శనివారం రామగిరిలోని టీడీపీ కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. చైతన్య రథయాత్ర గతంలో ప్రకటించిన 29వ తేది కాకుండా ఈ నెల 26న నిర్వహించడం జరుగుతుంద న్నారు. మధ్యాహ్నం 2 గటలకు మండలం లోని కొత్తగాదికుంట ద్వారా కొత్తగేరి, దుబ్బార్లపల్లి, పేరూరుకు చేరుకుని అక్కడ బహిరంగసభ నిర్వహించడం జరుగుతుంద న్నారు. దుబార్లపల్లిలో పేరూరు ప్రాజెక్టుకు నీళ్ల తెచ్చేందుకు కాలువ కోసం భూములుఇచ్చి నిర్వాసితులతో సమావేశం నిర్వహించడం జరుగుతుద న్నారు. ప్రతి గ్రామం నుంచి కూడా నాయకులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రతి కార్యకర్త నాయకులు వారివారి గ్రామాలలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను సెల్ఫీ పోటీలతో వైసీపీ ప్రభుత్వానికి ఛాలెంజ్ విసరాలన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడమే చైతన్య రథయాత్ర లక్ష్యమని దీనిపై ప్రతి ఒక్కరూ పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో మండలక న్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతీప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్‌నాయుడు, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోతన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు పేపర్‌శీన, సుబ్రహ్మణ్యం, టీఎన్‌టియు నియోజకవర్గ కార్యదర్శి విశ్వనాథ్, నాయకులు ఆంజినేయులు, తిరుపా లప్ప, చిత్తరంజన్, పోలేపల్లి వెంకటరాముడు, రమణ,మనోహర, క్రాంతి, బిసి సెల్ మురళీ పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**-వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో కుటుంబంతోపాటు శ్రీవారి సేవలో**


శ్రీవారి దర్శనానంతరం కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త :** కలియుగ దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి వారిని శనివారం ఉదయం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో ఆయన సతీమణి వై.భువనేశ్వరి, తనయుడు వై.ప్రణయ్‌రెడ్డి, సోదరుడు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి ఇతర కుటుంబసభ్యులతోకలిసి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీవారిదర్శనం అనంతరం అధికారులు మాజీ ఎమ్మెల్యేను పట్టువస్త్రాలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రెండు నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు

**-ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**


ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం పీసీ ప్యాపిలి, కూడేరు మండలం అరవకూరు గ్రామాలకు నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో నివశిస్తున్న ప్రజలు, రైతులు లో ఓల్టేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరగా వారు వెంటనే స్పందించి రెండు నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేశారన్నారు. సబ్ స్టేషన్ల ఏర్పాటుకు అధికారులు టెండర్లు పిలవడం జరిగిందని టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే రాబోవు మూడు నెలల కాలంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటై సేవలందిస్తాయన్నారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో లోఓల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వివరించారు. నూతన సబ్ స్టేషన్లు మంజూరు చేయించినందుకుగాను వజ్రకరూరు, కూడేరు మండలాలకు చెందిన ప్రజలు, రైతులు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 30న విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**-రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఎం, కాంగ్రెస్ నాయకులు**


విద్యుత్ బిల్లుల పెంపుపై సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం దృశ్యం

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త :** సర్దుబాటు చార్జీల విధానమే రద్దు కావాలని, ట్రూ అప్, సర్దుబాటు చార్జీల వసూళ్ల నిలిపివేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టరాదన్న డిమాండ్‌తో ఈనెల 30వ తేదీన విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, నాయకులు శ్రీనివాసులు, సిద్దప్ప, మురళి, సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియా శీనా, అబ్బాస్, ఓబులేసు పిలుపునిచ్చారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం కరెంటు బిల్లులతో వైసీపీ ప్రభుత్వం జనానికి షాక్ ఇవ్వడంపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కళ్ళు కప్పి దొడ్డిదారిన సర్దుబాటు చార్జీల భారం వేస్తోందని త్వరలో ప్రవేశ పెట్టాలని చూస్తున్న స్మార్ట్ మీటర్లతో మరో ముప్పును ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సామాన్యులను దోచి కార్పొరేట్ల జేబులు నింపుతున్న ప్రభుత్వం మాటతప్పి సామాన్యుడి నడ్డి విరుస్తూ కేంద్రానికి వంతు పాడుతోందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు లొంగి విద్యుత్ రంగాన్ని మూడు ముక్కలు చేసి సంస్కరణ పేరుతో చార్జీలు పెంచితే జనం తిరగబడ్డారన్నారు. నాడు కమ్యూనిస్టులు ప్రాణ త్యాగాలు చేసి పోరాడారని, కాంగ్రెస్ నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేగా నిరాహార దీక్ష చేయగా నేడు ఆయన కుమారుడు జగన్ ప్రజలు తిరస్కరించిన విధానాలనే అమలు చేస్తున్నారన్నారు. ఇక ఈ ప్రభుత్వంపై పోరు తప్పదని ప్రజలు మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## యుసీసీ చట్టాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లీం సమాజం అంగీకరించదు

**- టీఐఎం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రియాజ్‌బాషా**


టీఐఎం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రియాజ్‌బాషా

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త :** యుసీసీ చట్టాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లీం సమాజం అంగీకరించదని టీఐఎం (టిప్పు సుల్తాన్ ఇథహద్-ఉల్-ముస్లిమీన్) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రియాజ్‌బాషా అన్నారు. శనివారం ఆయన ఉరవకొండలో విలేఖరులతో మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోవున్న మోదీ, అమిత్‌షాల నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం యూనిఫామ్ సివిల్ కోడ్ (యుసీసీ) చటాన్ని దేశంలో ప్రవేశపెట్టాలని చూస్తోందని ఈ బిల్లు ముస్లీం మైనార్టీ వర్గాలకు పూర్తిగా వ్యతిరేఖంగా ఉందన్నారు. రాజ్యాంగం ప్రకారం దేశంలోని ముస్లింలు ఆర్టికల్ 29 ప్రకారం ప్రాథమిక హక్కులను కలిగివున్నారన్నారు. యుసీసీ చట్టం తేవడం ద్వారా ముస్లీం షరియత్ సాంప్రదాయాలను అణచివేసే కుట్ర జరుగుతోందన్నారు. పార్లమెంటు ముందుకు ఈ బిల్లు వస్తే రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రధాన పార్టీలు బిల్లును వ్యతిరేకించాలని కోరుతున్నామన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేఖంగా పోరాటం చేసేందుకు ముస్లీం సమాజం సిద్ధంగా ఉందన్నారు.

## సంవత్సర కాలంగా ఖాళీగా ఉన్న వెటర్నరీ డాక్టర్ పోస్టు

**- ఇబ్బందులు పడుతున్న రైతన్నలు**

**అగళి, జూన్ 24 ప్రభాతవార్త :** మండలంలో వెటర్నరీ డాక్టర్ పోస్టు ఖాళీపడి సంవత్సర కాలమైన ఇంత వరకు భర్తీ చేయకపోవడంతో రోగాల భారినపడిన మూగ జీవాలకు చికిత్సలు చేయించడానికి రైతన్నలు ఇబ్బందులుపడుతున్నారు. కేవలం గోపాలమిత్రలతో నెట్టుకొస్తున్నారు. అగళి మండలంలో వందలాది ఆవులు, గేదెలు, వేలాది గొర్రెలు, మేకలు ఉన్నాయి. అవి జబ్బుపడితే వాటిని పరీక్షించి ఏ మంది ఇవ్వాలో, ఏ వ్యాక్సిన్ వేయాలో సూచించే డాక్టర్ కరువయ్యారు. లక్షలాది రూపాయలు పెట్టి సీమ ఆవులను కొనుగోలు చేసి పాడి రైతులు వందలాది మంది జీవనం సాగిస్తున్నారు. గతంలో రోగాల భారిన పడిన ఆవులురెండు మృత్యువాత పడ్డాయి. లక్షలాది రూపాయలు రైతులు నష్టపోయారు. ఇలాంటి మూగ జీవాలు రోగాల భారిన పడితే కర్ణాటక రాష్ట్రం నుంచి డాక్టర్లను పిలిపించి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గొర్రెలు, మేకలు మృత్యువాత పడితే పట్టించుకునే వారు లేరు. కావున సంబంధిత శాఖ ఉన్నతాధికారులుచొరవ తీసుకుని ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టును సత్వరమే భర్తీ చేయాలని మండలంలోని రైతన్నలు కోరుతున్నారు.

## హోం మంత్రిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నాని


హోంమంత్రిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పావగడ, జూన్ 24 ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్ర హోం శాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ శుక్రవారం పావగడ తాలూకా లోని తిరుమణి సోలార్ పార్ క్ను సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎగువపల్లి నాని హోం మంత్రికివ ద్దుల బండి ఉన్న మెమెంటో‌తో నందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష , మాజీ తాలూకా పంచాయితీ అధ్యక్షులు అన్నదానపు లక్ష్మినారాయణ, వల్లూరు రవి, వల్లూరు గ్రామ పంచాయితీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం నుండి అరుణాచలంకి ప్రత్యేక బస్సులు

**ధర్మవరం,జూన్ 24,ప్రభాతవార్త:** తమిళనాడులోని అరుణాచలం గిరి ప్రదర్శన శివ దర్శనం కొరకు గురు పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశులు శనివారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై రెండవ తేది ఉదయం 6 గంటలకు ధర్మవరం నుండి బయలుదేరి కాణిపాకం మీదుగా వేలూరు గోల్డన్ టెంపుల్ దర్శించుకుని రాత్రికి అరుణాచలం చేరుకోవడం జరుగుతుందన్నారు.తిరిగి మధ్యాహ్నం బయలుదేరి ధర్మవరంకు 12 గంటలకు చేరుకోవడం జరుగుతుందన్నారు.రాను పోను చార్జీలకు సూపర్ లగ్జరీ బస్సులకు రూ.1400,అలాగే ఎక్స్‌ప్రెస్‌కు 1160 రూపాయలు ఉంటుందన్నారు. అంతుకాకుండా అరుణాచలం బస్సులకు ఆన్లైలో రిజర్వేషన్ టికెట్లు కూడా సదుపాయం ఉందని,ప్రయాణికులు రిజర్వేషన్ చెసుకోవాల్సిందిగా వారు తెలిపారు.ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గేట్స్ కళాశాలలో పాలిటెక్నిక్ కోర్సులకు అనుమతి


చైర్మన్ రఘునాథ్‌రెడ్డి

**గుత్తి, జూన్ 24 ప్రభాతవార్త :** పట్టణంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు విద్యార్థులకు అందజేసేందుకు అనుమతి మంజూరయ్యాయని కళాశాల ఛైర్మన్ రఘునాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగబోయే కౌన్సిలింగ్‌లో విద్యార్థులకు అనుమతి కల్పిస్తామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## భూకబ్జాపై ఫిర్యాదు


కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 24 ప్రభాతవార్త :** గుత్తి మునిసిపాలిటి పరిధిలోని తుర్కపల్లి రోడ్డులో దాదాపు 60 లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అయిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంజన్న ప్రసాద్ కమిషనర్ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశాడు.సర్వే నెం 465లో ప్రజల సౌకర్యార్థం స్థలాన్ని డేవిడ్ అనే వ్యక్తి కబ్జా చేశాడని తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తగు చర్యలు తీసుకోవాలని కోరాడు. కార్యక్రమంలో నాయకులు ఖాసీం, రాము, దేవేంద్ర పాల్గొన్నారు.

## గోఅక్రమ రవాణా,గోహత్యల నిషేధాన్ని అమలు చేయండి

**- అధికారులకు వినతి**


వినతి అందిస్తున్న దృశ్యం

**అమరాపురం, జూన్ 24,ప్రభాతవార్త:** హిందూవులు పరమ పవిత్రంగా భావించే,మరియు ముక్కోటి దేవతల కోలువుండే గోమాతలను అక్రమ రవాణా,గోహత్యల నిషేధాన్ని అమలు చేయాలని విశ్వహిందూపరిష్యత్ జిల్లా కార్యదర్శి గోసాయి హరిప్రసాద్,ప్రఖండ కార్యదర్శి విజయ్ కుమార్,ప్రఖండ సహ కార్యదర్శి హనుమంతరాయ,గోరక్ష సమ్యోజక్ వంకటరావు, బజరంగదల్ హనుమంతు,శివన్న,రమేష్,పాతన్న,నారాయణలు కోరారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యలయం నందు తహశీల్దార్ రమేష్ బాబుకు,పోలీసు స్టేషన్ నందు ఎస్ఐ వెంకటేశ్వర్లులకు,జిల్లా కార్యదర్శి గోసాయి హరిప్రసాద్ సమక్షంలో వినతిని అందజేశారు.గోహత్యపై నిషేధం ఉన్న కూడా హిందూవుల మనోభావాలను ఏమాత్రం గౌరవించ కుండా పశువలను వదించడం,అక్రమ రవాణా జరుగుతున్నట్లు దీనిని అరికట్టాలని అధికారులకు వినతి సమర్పించినట్లు వారు తెలిపారు.

## 26న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం


మాట్లాడుతున్న దృశ్యం

**అమరాపురం, జూన్ 24,ప్రభాతవార్త:** మండల పరిధిలో కె.శివరం గ్రామ సచివాలయ పరిధిలో ఈ నెత 26వ తేది సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జడ్పిటిసి స్వారక్క నరసిం హమూర్తి,ఎంపీపీ ఈరన్న,వైస్ ఎంపీపీ కృష్ణమూర్తిలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి,వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని రంగేగౌడ్ హాజరవుతున్నట్లు,కావున మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు,డైరెక్టర్లు,ప్రజా ప్రతినిధులు,సచివాల కన్వీనర్లు,అధికారులు హాజరు కావాలని వారు కోరారు.

## సత్య సాయి జిల్లా యాదవ యూత్ ప్రెసిడెంట్‌కు ఘన సన్మానం


సన్మానం చేస్తున్న దృశ్యం

**అమరాపురం,జూన్ 24, ప్రభాతవార్త:** అమరాపురం మండలం కరిదాసన హట్టి కాంతరాజు సత్య సాయి జిల్లా యాదవ యూత్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన సందర్భంగా మడకశిర మరియు కర్నాటక యాదవ యువసేనా తరపున సన్మాణ కార్యక్రమం నిర్వహించారు.అదే విధంగా రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు కుర్ర శ్రీనివాసరావు యాదవ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం జరిగింది.బెంగళూరులోని నాగసంద్ర కార్యలయం నందు కరిదాసనహట్టి కాంతరాజుకు సన్మాణం చేపట్టారు.అ సందర్భంగా అయన మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాల్లో రాణించడానికి కృషి చేస్తామన్నారు. అందుకు తమ పిల్లలను బాగా చదివించి మంచి విద్యావంతులుగా చదివించినప్పుడే అన్ని విధాల అభివృద్ధికి అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమం నందు ఎస్ఐ భాగ్యమ్మ,సాయి సిఎస్‌సి కంపెనీ యజమాని చిత్తయ్య,కంపెనీ మేనేజర్ ఈరన్న,కర్ణాటక యాదవ యువసేన కార్యదర్శి ప్రహ్లాద్ యాదవ్,టుంకూరు జిల్లా అధ్యక్షుడు గుబ్బిహట్టి మహలింగయ్య,గుండుమల జాలాజి యాదవ్, గుడిబండ మండల టీడీపీయువనాయకుడు హిరేతుర్పి గొల్లహట్టి పురుసోత్తం యాదవ్,చిత్తూరు జిల్లా యుత్‌ప్రసిడెంట్ సుబ్రమన్యం యాదవ్,అమరాపురం మండలం యాదవ సంఘం నాయకులు పాండు యాదవ్,ఉమేష్,రమేష్,శివ యాదవ్,సిద్దేశ్వర యాదవ్ తదితరులు పాల్గొని సన్మాణం చేశారు.

## కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి చేయండి

**-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**


కుష్టు వ్యాధి అవగాహన పోస్టర్లను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), జూన్ 24, ప్రభాతవార్త** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం క్రింద జిల్లాలో జూన్ 26 నుండి జులై 16 వరకు చేపడుతున్న కకుష్టు వ్యాధి నిర్ధారణ,అ వగాహన కార్యక్రమాన్ని బాధ్యతగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కుష్టువ్యాధి నిర్ధారణ, అవగాహన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కుష్టు వ్యాధి గుర్తింపు కొరకు ఇంటింటి సర్వే కార్యక్రమం ఈ నెల 26 నుండి వచ్చే నెల 16 వరకు వైద్యశాఖ ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లుగృహాలను సందర్శించి కుష్టు వ్యాధి లక్షణాలపై స్వీయ పరీక్ష చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించి స్క్రీనింగ్ నిర్వహణ చేపట్టుటకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ వ్యాధి అంటు వ్యాధి కాదని, కొన్ని లక్షణాలను గుర్తించి ఈ వ్యాధి నిర్ధారణ చేయవచ్చుని, శరీరంపై స్పర్శలేని మచ్చలు, రాగిరంగు మచ్చలు, పొడలు, లావుగా మారిన, నొప్పితో కూడిన నరములు, కాళ్ళు, లేదా చేతులకండరాలలో బలహీనత, చేతులు, పాదాలు, నరములలో తిమ్మర్లు అనిపించడం, నొప్పిగాఅనిపించని పుండ్లుచేతులలో, పాదాలలో ఉండడం, కళ్ళు పూర్తిగామూసుకోలేకపోవడం, చెవి తమ్మెలు మందంగామారడం, చెవితమ్మెల చర్మరంపై బుడిపెలు ఉండడం లాంటి లక్షణాలు ఏమైనా ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని, ఈ పరీక్షల నిర్వహణ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా చేయబడి మందులు అందజేయబడతాయన్నారు. కనీసం ఆరు నెలల నుండి గరిష్టంగా 12 నెలల చికిత్స తీసుకుంటే ఈ వ్యాధి పూర్తిగా నయమౌతుందన్నారు. కుష్టు వ్యాధి గ్రస్తులకు కవాల్సింది వైద్యం ఒకటేకాదని, మనోధైర్యం కూడా కావాలన్నారు. ఈ వ్యాధిని ప్రారంభదశలో గుర్తిస్తే అంగవైకల్యాన్ని నివారించవచ్చుని, గృహ సందర్శన కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు నిబద్ధతతో పని చేసి కుష్టువ్యాధి రహిత జిల్లాగా శ్రీసత్యసాయి జిల్లాను మార్చుటకు అందరూ కలసి కట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, డిఎంహెచ్ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిఎల్ఎటి తిప్పయ్య, ఆఫీసర్ కమిటీ సభ్యులు ఐ.శివరంగ ప్రసాద్, డివైఇఎంఓ వీరమ్మ, డిపిహెచ్ఎల్ఓ, జిల్లా ఆశా కోఆర్డినేటర్ కె.సి.కుళ్ళాయప్ప నాయక్, డిపిఎంఓ ఎన్‌హెచ్ఎం బాలాజీ నాయక్, ఎపిడెమియాలజిస్ట్ లక్ష్మికుమారి, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం



శిక్షణ పొందిన విద్యార్థుల బృంద చిత్రం

**వుట్టపర్తిరూరల్, జూన్ 24, ప్రభాతవార్త :** బుక్కపట్నంలోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ విభాగంలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె.నరసయ్య, జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారి షెక్ అబ్దుల్ ఖయ్యుం, కళాశాల ఇన్‌చార్జ్ లైబ్రేరియన్ వెంకటేశ్వర ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.చంద్రమోహన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఏ పిడి నరసయ్య మాట్లాడుతూ, ప్రతి వ్యక్తికి అవసరమైన నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన నైపుణ్యాభివృద్ధి సంస్థ ముఖ్యలక్ష్యంగా షేక్ అబ్దుల్ ఖయ్యూం పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో సహాయ సహకారాలు అందించిన బుక్కపట్నం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.లక్ష్మయ్యకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ వెంకటేశ్వర ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.చంద్రమోహన్, స్కిల్ డెవలప్‌మెంట్ కో ఆర్డినేటర్ విజయభారతి, ప్లేస్మెంట్ ఆఫీసర్ తేజకుమార్, హెచ్‌ఆర్ శాఖ శివప్రసాద్, శిక్షకుడు మహేష్, కళాశాల అర్థశాస్త్రం అధ్యాపకులు దస్తగిరి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో బాల్యవివాహాల నిర్మూలన సాధ్యం


బాల్యవివాహాల నిర్మూలన పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, జూన్ 24, ప్రభాతవార్త :** రాష్ట్ర లో శ్రీ సత్యసాయి జిల్లాను బాల్యవివాహాలు లేని జిల్లాగా మార్చడానికి అన్ని శాఖలు సమన్వయంతో ఒక ప్రణాళికతో ముందుకెళితే 100% బాలికల సాధికారత, బాల్యవివాహాల నిర్మూలన సాధ్యమౌతుందని ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి తెలియజేశారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, బాల్యవివాహాల నిర్మూలనపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ రామాంజినేయులు రెడ్డి, ఎంపిడిఓ సిద్ధారెడ్డి, సిడిపిఓ గాయత్రి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్పలత, జడ్పిటిసి గంగాదేవి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ, కిషోర బాలికల సాధికారత, బాల్యవివాహాల నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామ స్థాయిలోని డ్వాక్రా సంఘాల మహిళలను కలుపుకొని బాల్యవివాహాల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించండి

**కొత్తచెరువు, జూన్ 24, ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యాశాఖ కమిటీషనర్ ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 26, 27వ తేదీలలో పేరెంట్స్, టీచర్స్ కమిటీల సమావేశాలు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నిర్వహించాలని ఇన్‌చార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి చింతారంగస్వామి తెలియజేశారు. ఈ టీచర్స్, పేరెంట్స్ మీటింగ్‌లో ముఖ్యంగా ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా అమలు చేస్తున్న అమ్మఒడి, నాడునేడు, విద్యాకానుక, విద్యాదీవెన, గోరుముద్ద తదితర సంక్షేమ పథకాల పట్ల ఈ సమావేశాలలో చర్చించాలన్నారు.

## మా వార్డుల్లో సిమెంటు రోడ్లు నిర్మించండి

**- కార్యదర్శికు విన్నవించిన వార్డు సభ్యులు యం.రామాంజినేయులు, యం.రవి**

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త :** మా వార్డుల్లో సిమెంటు రోడ్లు నిర్మించాలని కోరుతూ ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ 11, 16వ వార్డుల సభ్యులు యం.రామాంజినేయులు, యం.రవి కోరారు. శనివారం వారు పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు చేపట్టాల్సిన పనుల వివరాలను పొందుపరుస్తూ త్వరలో జరుగబోయే సాధారణ సమావేశం అజెండాలో పెట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరానగర్ 9వ రోడ్డులోగల బోయ మునెమ్మ ఇంటి నుండి షాదీఖానా వరకు, అందేద్కర్ నగర్‌లో బోయ వెంకటేశులు ఇంటి నుంచి ఎగ్గడి రామాంజినేయులు ఇంటి వరకు, తోళ్ల రామచంద్ర ఇంటి నుండి బోయతిప్పన్న ఇంటి వరకు సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలని కోరారు.

## వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

**-శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు**

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం జేష్ఠ శుద్ధ షష్ఠి శనివారం సాయంత్రం శ్రీవారి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరిచ్చిన ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది దీపక్, మారుతి తదితరులు పాల్గొన్నారు.


పెన్నహోబిళంలో శ్రీవారి పల్లకీ ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# బూటకపు వాగ్దానాలతో గద్దెనెక్కిన జగన్

**- నాలుగేళ్ల జగన్ పాలనలో అవినీతిమయం - అధికారంలోకి రాగానే ఆటకెక్కిన హామీలు**

**- అన్ని రంగాల ప్రజలను మోసగించిన జగన్ -భవ్యిత్తుకు గ్యారెంటీ సభలో పల్లె, కాలవ శ్రీనివాసులు**



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న పల్లె, కాలువ



అభివృద్ధి పనుల వద్ద టీడీపీ నేతల సెల్ఫీ

**నల్లమాడ జూన్ 24 ప్రభాతవార్త,**

సాధారణ ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలతో ప్రజలను మోసగించి అధికారం చేజిక్కించుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనంతరం హామీలన్నింటిని పూర్తిగా విస్మరించారని మాజీ మంత్రులు పల్లెరఘునాథరెడ్డి, కాలువ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. భవ్యిత్తుకు గ్యారెంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ చేపట్టిన జనచైతన్య బస్సు యాత్రకు రెండో రోజు నల్లమాడ మండలంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. శనివారం కదిరి నుంచి ప్రారంభించి పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం బొగ్గలపల్లి వద్దకు చేరుకోగానే అక్కడే వేచి ఉన్న మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పార్థసారధి, కాలువ శ్రీనివాసులు, జిల్లా ఇన్‌చార్జ్ బీటీ నాయుడు, కందికుంట ప్రసాద్, నిమ్మల కిష్టప్ప, గుడుమల తిప్పేస్వామి, సవితమ్మలకు ఘన స్వాగతం పలికారు. భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో టీడీపీ ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోలోని హామీలను ప్రజలకు వివరించారు. దారిపొడువునా ఆయా గ్రామాల ప్రజలు బస్సు యాత్రకు జన హారతి పట్టారు. అనంతరం నల్లమాడలో ఏర్పాటు చేసిన భవ్యిత్తుకు గ్యారెంటీ సభలో అశేషజనవాహిని మధ్య జగన్‌పై ఘాటుగా విమర్శించారు. మహనాడు వేదికగా భవ్యిత్తుకు గ్యారెంటీతో ఆరు హామీలను టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన వరాలతో జగన్ ప్రభుత్వంలో వణుకు మొదలైందన్నారు. చంద్రబాబు నాయుడు పూర్తీ మ్యానిఫెస్టో ప్రకటిస్తే వైసిపీ ఉనికే ప్రమాదంలో పడుతుందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిని అభివృద్ధి చేయలేని ముఖ్యమంత్రి జగన్ మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామనడం ఉట్టికెక్కలేనమ్మ.. స్వర్గానికెక్కగలదా అన్న చందంగా ఉందన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండంటూ పాదయాత్రలో ప్రజలపై ముద్దులు కురిపించిన జగన్, ఇప్పుడు పిడిగుద్దులతో అన్ని వర్గాల ప్రజలకు కోలుకోలేని విధంగా దెబ్బతీశారని ఆందోళన వ్యక్తం చేశారు.సంక్షేమ పథకాల పేరుతో నామమాత్రంగా ప్రజలకు చిల్లర డబ్బులు విదుల్చుతూ కోట్లు అందేసినట్లు గొప్పలు చెప్పుకోవడం ఒక్క జగన్‌కే చెల్లిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలపై దాడులు, వేధింపులు అధికమయ్యాయని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గంలో సమస్యలను పూర్తిగా విస్మరించారని, స్వలాభం కోసం హైదరాబాదు, బెంగళూరులో తన వ్యాపారాలపై దృష్టి పెట్టారన్నారు. వైకాపా అధికారంలోకి భూకబ్జాల చరిత్ర మొదలైందన్నారు. జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పల్లె రఘునాథరెడ్డి అన్నారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని పల్లె కోరారు. ఈ యాత్రలో ఉమ్మడి జిల్లాల నాయకులు పర్వీన్‌బాను,ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు,అంబికా లక్ష్మీనారాయణ, సామకోటి ఆదినారాయణ, ఆరు మండలాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శోత్రీయం భూముల కబ్జాపై సమగ్ర విచారణ జరిపించాలి

**అనంతపురం,క్లాక్‌టవర్ జూన్ 24,ప్రభాతవార్త**



వి.రాంభూపాల్

అనంతపురం రూరల్ మండలంలోని కామారుపల్లి పంచాయతీకి చెందిన విలువైన శోత్రీయం భూములను అధికార పార్టీ నాయకులు పట్టాలు చేయించుకున్నట్లు వచ్చిన వార్తలపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారన జరిపించాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.భూముల విలువ కోట్లలో పెరగడంతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని కొందరు అధికారులు అధికార పార్టీ నాయకులు భూములను కబ్జా చేస్తున్న వార్తలు నిత్యం వస్తున్నప్పటికీ జిల్లా అధికారులు మౌనంగా ఉండడంలోని అంతర్య ఏమిటి అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ ప్రశ్నించారు.ఒక వైపు పేదలు ఇళ్ల స్థలాలు కోసం అర్జీలు పెట్టుకొని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న భూములు లేవంటున్న అధికారులు,మరోవైపు కోట్ల విలువైన భూములు కబ్జా చేస్తున్న వారికి వోత్తాసుగా పట్టాలు ఇస్తున్నారని విమర్శించారు.కొందరు తహశాల్దార్‌లు తమ ఇళ్లను సామాంతర రెవెన్యూ కార్యలయాలుగా మార్చుకోని పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారు.మాజీ సైనికోద్యోగుల పేర్లతో,సాగు అనుమతి పేర్లతో నకిలీ పట్టాలు సృష్టించుకుని యదేచ్ఛగా భూ కబ్జాలు చేస్తున్న విషయాన్ని అధికారుల దృష్టికి తెచ్చిన చర్యలు లెవన్నారు.అనంతపురం మండలం ప్రభుత్వ స్థలాల్లో,నకిలీ పట్టా భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించడంలో ముందువుండే అధికారులు శోత్రీయం భూములు కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని ఈ భూములను ఇళ్ల లేని నిరుపేదలకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేసారు.

## బీజేపీ ఓటమికి నైతిక బాధ్యత నాదే

**- రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నళిన్‌కుమార్‌కటీల్**



**బళ్లారి, జూన్24, ప్రభాతవార్త**

కర్ణాటక రాష్ట్రంలో బీజేపీ ఓటమికి నైతిక బాధ్యత తనదేనని అధ్యక్షుడిగా రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు, మౌఖీకంగా రాజీనామా విషయం అధిష్టానానికి తెలిపినట్లు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నళిన్‌కుమార్‌కటీల్ తెలిపారు. బళ్లారి బీజేపీ కార్యాలయంలో శనివారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ అసత్య గ్యారెంటీ యోజనల కారణంగా రాష్ట్ర ప్రజలు బీజేపీ పట్ల మొగ్గుచూపలేదని, అయితే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి మంచి పట్టు ఉన్నదని, అబద్ధాల గ్యారెంటీ యోజనలతో అధికారపీఠం ఎక్కిన కాంగ్రెస్ ప్రజల్ని తప్పుదోవ పట్టించిందని, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెంచిన విద్యుత్ ధరలు తదితర విషయాలపై ప్రభుత్వ పనితీరుకు దుమ్మెత్తి పోస్తున్నారని చెప్పారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో విజయకేతనం ఎగరవేయడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేసిన ఆయన, ప్రధాని నరేంద్రమోదీ 9 సంవత్సరాల వ్యవధిలో చేసిన అభివృద్ధి పనులు, ప్రగతి యోజనలు గతంలో ఎవరూ చేయనంత అభివృద్ధిని తొమ్మిదేళ్లలో చేసి చూపించారన్నారు. నేడు ప్రపంచదేశాల నేతలంతా భారతదేశంవైపు తిరిగిచూసేలా ఖ్యాతిని దేశానికి తెచ్చిపెట్టిన ప్రధాని మోదీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో స్థానాలు పొంది తిరిగి మరొకసారి ప్రధానమంత్రి అవుతారని, దేశప్రజలంతా ప్రధానికి జేజేలు పలుకుతున్నారని చెప్పారు. ఎన్నో రైల్వే ప్రాజెక్టులు, అయోధ్య రామమందిర నిర్మాణం, నూతన పార్లమెంట్ భవనం జాతికి అంకితం చేశారని, ప్రపంచ దేశాల నేతలందరూ ప్రధాని మోదీ భారతదేశంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటూ కొనియాడుతుండడం దేశానికి గర్వకారణమని చెప్పారు. తన అధ్యక్ష పదవి వ్యవధి పూర్తి కావొస్తున్నదని, సహజంగానే అధ్యక్షుడి మార్పు జరగడం పార్టీ ఈ దిశలో నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ చేపట్టిందని, మాజీ గృహవసతిశాఖ మంత్రి సోమన్నను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని కోరడంలో తప్పేమి లేదు. అయితే అధ్యక్ష పదవి విషయంలో తుది తీర్మానం మా హైకమాండ్‌దేనని నళిన్‌కుమార్‌కటీల్ చెప్పారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో జారీలోకి తెచ్చిన చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం హేయతరమని, గోహత్య నిషేధ చట్టం జారీలోకి తీసుకొచ్చింది తమ బీజేపీ ప్రభుత్వమని, దీనిని వ్యతిరేకించి గోహత్య చేస్తే వారికి శిక్ష తప్పదని చెప్పారు. పత్రికాగోష్టిలో బళ్లారి సిటీ మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, ఎంపీ వై.దేవేంద్రప్ప, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మురహరగౌడ, సిరుగుప్ప మాజీ ఎమ్మెల్యే ఎం.ఎస్.సోమలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై హాస్టల్ విద్యార్థులకు సోనామసూరా బియ్యంతో భోజనం



బెంగళూరులో జరిగిన ఉన్నతాధికారుల సభలో మంత్రులు బి.నాగేంద్ర, హెచ్.సి.మహదేవప్పలు ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం

**బళ్లారి, జూన్24, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని 31 జిల్లాల జిల్లా కేంద్రాలు, తాలూకాస్థాయిలో గల ఎస్సీ, ఎస్టీ విద్యార్థి వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్యం పరిరక్షణ దృష్ట్యా సుమారు 2.50 లక్షల మంది పిల్లల భోజనానికి అన్ని హాస్టళ్లకు సోనామసూర బియ్యంతోనే అన్నం వండి పెట్టాలని రాష్ట్ర ఎస్టీవర్గాల సంక్షేమశాఖ మంత్రి, యువజన సేవలు,క్రీడాశాఖ మంత్రి, బళ్లారి జిల్లా ఇన్‌చార్జి బి.నాగేంద్ర సాంఘిక సంక్షేమశాఖ ఉన్నతాధికారులకు సూచించారు. బెంగళూరులోని విధానసౌద సమావేశ భవనంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.హెచ్.సి.మహదేవప్ప అధ్యక్షతన జరిగిన 2023-24 ఎస్‌సీఎస్‌పీ, టీఎస్‌పీ ఖర్చు, వ్యయం పంపిణీపై నోడల్ ఏజెన్సీ సభలో ఉభయమంత్రులు ప్రత్యేక హాస్టల్ విద్యార్థుల భోజన వ్యవస్థ గురించి చర్చ జరిపారు. రాష్ట్రంలో ఆయా జోన్‌ల వారీగా హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం భోజన వ్యవస్థ చేస్తున్నట్లు, అయితే ప్రత్యేకించి కళ్యాణ కర్ణాటక విద్యార్థి హాస్టళ్లలో బియ్యంతో చేసే ఆహార పదార్థాలకు ప్రాముఖ్యత కల్పిస్తున్నట్లు, గతంలో విద్యార్థులకు సరఫరా చేస్తున్న బియ్యం స్థానంలో నాణ్యతతో కూడిన రుచికరంగా ఉన్న సోనామసూర బియ్యాన్ని అన్ని హాస్టళ్లకు సాంఘిక సంక్షేమశాఖ ద్వారా పంపిణీ చేయాలని అధికారులకు తెలిపారు. సభలో సాంఘిక సంక్షేమశాఖ అధికారులు ఇందుకు సమ్మతి తెలిపారు. జూలై నెల నుంచే ఈ వ్యవస్థను జారీలోకి తీసుకురావాలని మంత్రులు అధికారులకు గట్టిగా సూచనలు చేసినట్లు తెలిసింది.

## 29 నుంచి ఆంథోనిరెడ్డి ఓపెన్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

**అనంతపురం రూరల్,జూన్24ప్రభాతవార్త:**

ఆంథోనిరెడ్డి ఆశీస్సులతో బి యాలేరు గ్రామంలో జూన్ 29 నుంచి ఆంథోనిరెడ్డి ఓపెన్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతుందని ఆంథోనిరెడ్డి తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో మొదటీ విజేతగా నిలిచిన జట్టుకు రూ.1లక్ష,రెండవ విజేతగా నిలిచిన జట్టుకు రూ.50 వేలు ప్రైజ్ మనీ అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ అవకాశంను క్రీడాకారులు అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లు జూన్ 26వ తేది లోపు రిజిస్ట్రేన్ చేసుకోవాలన్నారు. పై వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబరులకు 6301402897,6300543199కు సంప్రదించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి నీలిమరెడ్డి, సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి,మాజీ సర్పంచ్ పనిరెడ్డి,ఆర్గనైజర్లు ఆరోగ్యంరెడ్డి,కొండారెడ్డి,సుధాకర్‌రెడ్డి,ఫైరెడ్డి రాకేష్‌రెడ్డి,చర్చి ఫాదర్ భాస్కర్,చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిని కలిసిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి

**తాడిపత్రి అర్బన్, జూన్ 24 ప్రభాతవార్త**



టీడీపీనేత నారాలోకేష్‌తో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి,ఎస్వీ రవీంద్రారెడ్డి తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను యువగళం పాదయాత్రలో కలిశారు. లోకేష్ పాదయాత్ర వలన తెలుగుదేశం పార్టీకి మంచి ఊపునిచ్చిందని జెసి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. లోకేష్ పాదయాత్ర వల్ల వైసీపీ ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఇలా ముందుకు వెళ్లాలని చర్చించారు. ఇంత దూరం వచ్చిన సంఘీభావం తెలిపినందుకు జెసి ప్రభాకర్‌రెడ్డికి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. మున్ముందు అందరం కష్టపడి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని నాయకులందరూ ప్రజల్లో తిరిగి సమస్యలు తెలుసుకోవాలని నారా లోకేష్‌కు తెలిపారు. యువగళం పాదయాత్రలో అనంతపురం రాజకీయ పరిస్థితుల మీద కూడా దాదాపు అరగంటపాటు జెసి ప్రభాకర్‌రెడ్డి, నారాలోకేష్‌తో చర్చించారు. అలాగే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్వీ రవీంద్రారెడ్డిపై పోలీసులు బనాయించిన అక్రమ కేసుల గురించి నారాలోకేష్ ఆరా తీశారు.

## సెక్రెటరీలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త**

వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రెటరీ అసోషియేషన్ గౌరవ అధ్యక్షులు ఈశ్వరయ్య పిలుపు మేరకు విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్ లో పది మంది సస్పెన్షన్‌కు గురైన వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రెటరీలను తిరిగి విధులలోకి తీసుకోవాలని, అదే విధంగా.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రిక సచివాలయంలు వ్యవస్థకు తిరువద్దంగా వ్యవహరిస్తున్నటువంటి మున్సిపల్ కమిషనర్లకు వ్యతిరేకంగా 24న అనంతపురం నగరంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేసి అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి సమక్షంలో, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ పర్యవరణ కార్యదర్శిల మీద కక్షపూరితమైన వేధింపులు, నిరసనగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు.

## ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దు

**వైద్యాధికారి శ్రీహర్ష**



లింగ వివక్షత నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

**బుక్కరాయసముద్రం జూన్ 24 ప్రభాతవార్త**

ఆడ,మగ ఇద్దరూ సమానమేనని ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేదిత చట్టం పై శనివారం కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిదిలో వైద్యాదికారి శ్రీహర్ష, హెల్త్ ఎడ్యుకేటర్ పర్వీన్ ఆద్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్బంగ వారు మాట్లడుతు గ్రామాల్లో ఆడపిల్లల సంఖ్యతక్కువగా మగ పిల్లల సంఖ్య ఎక్కువగా ఉందని ఇది ఆందోళన కలిగించే విషయంమని దీనివల్ల భవిష్యత్‌లో ఎన్నో రకాల సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు.కొందరు తల్లిదండ్రులు మగపిల్లల పై మోజుతో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి గర్భంలో ఉన్నది ఆడబిడ్డని తెలియగానే అబార్షన్లు చేయించుకొంటు న్నారని దీనివల్లనే ఆడపిల్లల సంఖ్య తగ్గుతోందన్నారు.బ్రూణ హత్యలకు పాల్పడేవారు పీసీ పీఎన్‌డీటీ చట్టం ప్రకారం శిక్షార్హులని వారి పై నేరం రుజువైతే పదేళ్ళ వరకు జైలుశిక్ష తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ పర్వీన్ ప్రదానోపాధ్యాయులు సునీత,వైద్య సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

## సస్పెన్షన్ ఎత్తి వేయాలి : అపస్



డీఈఓకు సమస్యను వివరిస్తున్న నాయకులు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త**

జూన్ రెండో తేదిన నాడు-నేడు పనులు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించాలని నలుగురు ఉపాధ్యాయులను గుత్తి మండలంలో ఇద్దరిని, పామిడిలో ఒకరిని, గార్లదిన్నెలో ఒకరిని సస్పెండ్ చేయడం జరిగింది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పక్షాన సస్పెన్స్ కాలాన్ని ఎత్తివేసి సస్పెన్స్ కాలాన్ని సెలవు దినాలుగా పరిగణిచాలని సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ అనంతపురంజిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి తదితరులు కోరడం జరిగింది. తొందరలో సస్పెన్షన్ ఎత్తివేస్తామని డిఇఓ హామీ ఇవ్వడం జరిగింది.

## జగనన్న గృహనిర్మాణాలను వేగవంతం చేయండి

**బుక్కరాయసముద్రం జూన్ 24 ప్రభాతవార్త**

జగనన్న కాలనిల్లో గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అదికారి శ్రీదేవి అన్నారు.శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలో హౌసింగ్ డే ప్రోగ్రాం అమ్మవారిపేట గ్రామ సమీపంలో ఉన్న లేఔట్ లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగ వారు మాట్లడుతు బేస్మెంట్ కట్టుకొని మొదలు పెట్టని వారికి త్వరగా పూర్తిచేసుకోవాలన్నారు.జగనన్న కాలనిల్లో మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గృహ నిర్మాణాలు పూర్తిచేసుకొన్నవారికి బిల్లులు మంజూరుచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు శ్రీమన్నారాయణ హౌసింగ్ డిఇ. ఎంపిడిఒ విజయభాస్కర్,డిప్యూటీ తహశీల్దార్ నారాయణ స్వామి, హౌసింగ్ ఎఇ రాజశేఖర్‌రెడ్డి, హౌసింగ్ సిబ్బంది,జాతీయ ఉపాధి హామి సిబ్బంది,వెలుగ సిబ్బంది,తదితిరులు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్‌ఎస్‌లో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయకపోవడంపై విచారణ చేపట్టండి - ఆర్సీపి



ఎంఈఓకు వినతిపత్రం ఇస్తున్న ఆర్సీపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, జూన్ 24, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం వాటర్ ప్లాంట్‌ను మంజూరు చేసినా ఎందుకు ఏర్పాటు చేయలేదో విచారణ చేయాలని ఆర్సీపి మండల కార్యదర్శి మున్నా, విద్యార్థి విభాగం నాయకుడు అరుణ్‌లు శనివారం ఎంఈఓలు ఖాదర్‌బాష, రమణలకు వినతి పత్రం అందచేశారు. విద్యార్థులకు సురక్షిత మంచినీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఆర్వోపా ్లంట్‌ను పాఠశాలకు మంజూరు చేసిందన్నారు. వాటర్‌ప్లాంట్ పరికరాలు పాఠశాలకు వచ్చి దాదాపు సంవత్సర కాలం అయిందని వాటర్‌ప్లాంట్‌కు సంబంధించిన పరికరాలు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. దీంతో విద్యార్థులు ఇంటి నుంచి వాటర్ బాటిళ్లను తీసుకువస్తున్నారన్నారు. వాటర్ ప్లాంట్ నిర్వహించకపోవడంపై విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుని విద్యార్థులకు మంచినీటి వసతిని ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో వారు పేర్కొన్నారు.

## బస్సుయాత్రకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు



బస్సుయాత్రలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

**ఓబుళదేవరచెరువు, జూన్ 24, ప్రభాతవార్త**

భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, అధికార పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియచేసేందుకు చేపడుతున్న బస్సు యాత్రకు ఓడీచెరువు మండలం నుంచి భారీగా తెలుగు తమ్ముళ్లు తరలివెళ్లారు. శనివారం బస్సు యాత్ర నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్న సందర్బంగా బుగ్గలపల్లి వద్ద ఘనస్వాగతం పలికేందుకు మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర, తెలుగు మహిళా కార్యదర్శి మస్తానమ్మ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి బిసి సెల్ ప్రధాన కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఆరీఫ్‌ఖాన్, పార్లమెంట్ రైతు సంఘం మీడియా కోఆర్డినేటర్ జాకీర్, పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బడిసం రామాంజినేయులు, నియోజకవర్గ టిడిపి బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ఇడగుట్టు ఆంజనేయులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సన్నగాళ్ల గంగాద్రి, టిఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు నిజాం, తెలుగు యువత మండల అధ్యక్షుడు కొండే ఈశ్వరయ్య, ఎంపిటిసి శ్రీనివాసులు, ప్రభాకర్‌రెడ్డి, తోట హనుమంతరెడ్డి, ఆర్‌ఎంపి క్రిష్ణమూర్తి, నారాయణ స్వామితో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

## 27న జిల్లా స్థాయి యువ ఉత్సవం

**అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త**

నెహ్రూ యువ కేంద్ర అనంతపురం, జాతీయ యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ, భారత ప్రభుత్వం వారు ఈ నెల 27వ తేదిన సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ పుట్టపర్తిలో జిల్లా స్థాయి యువ ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి శాసనసభ్యులు శ్రీధర్‌రెడ్డి పాల్గొంటారని, పంచప్రాణ సూత్రాలపైన జిల్లా స్థాయి యువ ఉత్సవం జరుగుతుందని, ఇందులో ఈ నెల 26న యువతకు వకృత్వ, పద్య, చిత్రలేఖనం, సాంస్కృతిక, మొబైల్ ఫోటో గ్రఫీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన, ఉత్తమప్రతిభ కనబరిచిన యువతకు 27న ప్రశంసా పత్రాలు, మొదటి ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు కేంద్ర ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ నెహ్రూ యువ కేంద్రం ద్వారా అందిస్తారని తెలియజేశారు. పాల్గొనదలచిన యువతి యువకులు 26వ తేదిన ఉదయం 10 గంటలకు పుట్టపర్తి సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజ్‌లో పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ నెహ్రూ యువకేంద్ర జి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ల బదిలీల కౌన్సిలింగ్

**అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ ఉద్యోగుల రిక్వెస్ట్ బదిలీ కౌన్సిలింగ్ ఈనెల 25న ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతుందని, అభ్యర్థులు నిర్ణీత సమయానికి తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, సపోర్టింగ్ డాక్యుమెంట్‌తో జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో హాజరు కావాలని, హాజరు కాని అభ్యర్థులకు మరలా ఎటువంటి అవకాశం కల్పించ బడదు అని డిఈఓ/ఏపిసి ఎం.సాయిరాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించిన దండు శ్రీనివాసులు



మాజీ ఎంపిటిసి భాగ్యలక్ష్మిని పరామర్శిస్తున్న దృశ్యం

**శింగనమల, జూన్ 24 ప్రభాతవార్త**

వివిధ కారణాలతో జిల్లా కేంద్రంలోని సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని శనివారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పరామర్శించారు. కిమ్స్ సవేరా ఆసుపత్రిలో చక్రాయుపేట మాజీ ఎంపిటిసి భాగ్యలక్ష్మి, శింగనమల మాజీ ఎంపిటిసి మామ నల్లప్పను, శింగనమల బిసి కాలనీకి చెందిన తిరుపతయ్య భార్య నాగమునిని ఆనంద్ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన వైద్యాధికారులతో మాట్లాడుతూ.. వారికిమెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు. ఆయన వెంట టీడీపీ నేతలు దాసరి గంగాధర్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, బండమీదపల్లి చెండ్రాయుడు, ముని, కాయల సురేష్‌యాదవ్, చిత్రచేడు ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఫాదర్స్‌డే దినోత్సవ సంబరాలు



ఫాదర్స్‌డే వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త**

శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ఫాదర్స్‌డే వేడుకలను ఏజిఎం సుబ్బారెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ప్రారంభించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. తండ్రి అనే వ్యక్తి జీవితంలో తాను వెనుకబడుతూ పిల్లలని ముందుకు తీసుకెళ్తాడని పిల్లల ఓటమిలో వెన్నంటే ఉండి వారి విజయాన్ని చూసి మురిసిపోయేవాడు అమ్మ పిల్లల్ని నవ మాసాలు మాత్రమే మోస్తుంది కానీ నాన్న మాత్రం జీవిత కాలం పిల్లల్ని వెన్నంటే ఉంటాడు పిల్లలకు మొదటి గురువు, స్నేహితుడు నాన్న అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ వారి తండ్రులందరికీ పాదాభివందనం చేయడం ద్వారా వారు భావోద్వేగానికి గురి అయ్యారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం వైస్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్లు అప్పలనాయుడు, మహేష్, సిరాజుద్దీన్, ప్రైమరీ ఇన్‌చార్జ్ భారతి, నీరజ, ప్రైమరీ ఇన్‌చార్జ్ తేజస్విని, ఏఓ గోపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సూర్యనారాయణ ఆశయాలను కొనసాగిస్తాం

**- ఎస్ఎఫ్ఐ నాయకులు**



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 24 ప్రభాతవార్త**

స్థానిక అనంతపురం నగరంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ 10వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ ఇసుక దిన్నెలు పడి ప్రమాదంలో మరణించడం జరిగింది. సూర్యనారాయణ ఎస్ఎఫ్ఐలో పనిచేస్తే సందర్భంలో ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం అదే విధంగా సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కారం చేయాలని అనేక పోరాటాలు నిర్వహించడం జరిగింది. అదే సందర్భంలోనే కార్పొరేట్ విద్య దోపిడికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారు. సూర్యనారాయణ ఆశయాలు కొనసాగిస్తాం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో విద్యను ప్రైవేటీకరణ కాషాయకరణ చేయడం కోసం శ్రీకారం చుట్టింది అందుకు ప్రధాన నిదర్శనం బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన జాతీయ విద్యా విధానంకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, శివ, శశికుమార్, సూర్యచంద్ర, రాజేష , కిరణ్, అనిల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

